Regd. No. H. 18

విడిప్రతి 0.30 పై.

శుక్రవారం 15-5-70

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 19

AWAIT
OPENING
★★★
Bombay Dyeing
Mills Show Room
AT NELLORE

16.5.70 శనివారం
ఉదయం ఆటతో ప్రారంభం
నెల్లూరు శ్రీ లీలామహల్‌లో
That Man in
ISTANBUL
ఇస్తాంబుల్ అగ్గిభరాటా
రంగుల చిత్రం

# నక్సలైట్లు రెండో నరహంతక కాండ!

## కట్టెలుబేరగాళ్లుగావచ్చి నెల్లూరు వెంకటరెడ్డిని పట్టపగలు నిలువున నరికిన కసాయి సంఘటన

## ముగ్గురే ముగ్గురొచ్చారు; దోపిడి ప్రయత్నం లేదు; చంపి చూస్తుండగానే అడవిలోకి పారిపోయారు!

## జిల్లాలో భయోత్పాతం: హంతకు లెవరైందీ తెలిసిందా?

నెల్లూరుజిల్లాలో నక్సలైట్ల నరహంతక కాండ తాళ్ళపాళెంతో అంతం కాలేదు; ముద్దూరుపల్లెదే ఆఖరని చెప్పలేము. నక్సలైట్లు ఎవ్వరూ వూహించనంతగా వ్యాప్తి చెందారు; లోతుగా పాతుకొని పోయారు.

రాపూరుతాలూకా ముద్దూరుపల్లిలో 10 తేది పట్టపగలు మైకామైన్ యజమాని – పెద్దరైతు శ్రీ నెల్లూరు వెంకటరెడ్డిని నక్సలైట్లు కసాయితనంగా నిలువునా పొడిచి చంపారు. తాళ్ళపాళెంలో శ్రీ పుచ్చలపల్లి వెంకటరామరెడ్డిని హత్య చేశారంటే, వారి ఇల్లు దోపిడిచేశారంటే అది అనూహితమైన సంఘటన కాదు. అయన్ని చంపుతామని రెండు బెదిరింపు జాబులు వ్రాశారు; అయిన త్వరలో హత్య గావింపబడతాడనే వదంతులు కొన్ని రోజుల ముందుగా ఆ గ్రామంలో వ్యాపించి వుండినాయి. అదీకాక వెంకటరామరెడ్డి కావలి తాలూకాలో రాజకీయాలలో వున్నవ్యక్తి. కమ్యూనిస్టులతో ఘర్షణ పడుతుండిన వ్యక్తి. అటువంటి వ్యక్తి నక్సలైట్ల దృష్టిలో పడటం ఆశ్చర్యమూ కాదు, అనూహితమూ కాదు. కాని నెల్లూరు వెంకటరెడ్డి నక్సలైట్ల కిరాతకానికి గురియవుతాడని ఎవ్వరూ వూహించలేదు. అయన రాజకీయాలలో వున్నవాడుకాదు; అందులో ఆసక్తి వున్నట్లుకూడా మాకు తెలియదు, వినలేదు; ఏ పదవిని ఆశించినవాడుకాదు, కమ్యూనిస్టులతో ఎక్కడా ఘర్షణ పడినవాడు కాదు; అయనకు ఎన్నడూ నక్సలైట్ల నుండి బెదిరింపు జాబులు రాలేదు; వారి లక్ష్యంలో అయునలేదు. అందువల్లే వెంకటరెడ్డి హత్య గావింపబడినాడనే వార్త జిల్లా ప్రజలకు దిగ్భ్రమ గొలిపింది.

నెల్లూరు వెంకటరెడ్డి హత్య నక్సలైట్ల క్రొత్త ఎత్తుగడలకు సూచనగాకూడావుంది. శ్రీకాకుళం హత్యలు దోపిడ్లు కాని, గుంటూరు–కృష్ణ జిల్లాల హత్యలుకాని, తాళ్ళపాళెం హత్యాదికంకాని రాత్రిపూట జరిగాయి. ఈ అన్నిదోపిడ్లుకూడా సాయుధులైన



అమాయకంగా నక్సలైట్లకు బలియైన శ్రీ నెల్లూరు వెంకటరెడ్డి

ముష్టియు సలక్షైమంది నక్సలైట్లు ఏ అర్థరాత్రి సమయంలోనో వచ్చెత్తి, అనుకున్నవారిని హత్యచేసి, దొరికిన వరకు దోపిడిచేసి, మావో నినాదాలిచ్చి, హతుల వచ్చి రక్తంతో నినాదాలువ్రాసి, నాటుబాంబులతో గ్రామస్థులను బెదరగొట్టి తాపీగా పరారు కావడం జరిగింది. కాని ముద్దూరుపల్లెలో పట్టపగలే హత్య జరుపనున్నారు; వచ్చినవారుకూడా ముగ్గురంటే ముగ్గురే; దోపిడికి ప్రయత్నించలేదు; నినాదాలివ్వలేదు; రక్తంతో వ్రాయలేదు; నాటుబాంబులు ప్రేల్చలేదు. ఈ అన్ని కారణాలతో నక్సలైట్లు క్రొత్త ఎత్తుగడలను చేపట్టారా అని అనుమానించవలసి వస్తున్నది. తాళ్ళపాళెంకంటే ముద్దూరుపల్లి హత్య సాహసోపేతమైనది; అచ్చం గెరిల్లా పద్ధతిలో జరిగినది; అత్యంత భయంకరమైనది, ప్రమాదకరమైనది. అందువల్లే ధనవంతులు, పెద్దరైతులుగా వున్నవారు వణికిపోతున్నారు.

★ ★ ★

9 తేది శనివారం మధ్యాహ్నం రెండు మూడు గంటలమధ్య ముగ్గురు వ్యక్తులు వెంకటరెడ్డితో మాట్లాడాలని ముద్దూరుపల్లెకు వచ్చారు. వెంకటరెడ్డిగారు వూళ్లోలేరు. అయన గుమాస్తా వెంకయ్యతో మాట్లాడారు; తాము నెల్లూరులో కట్టెల డిపో పెట్టామని, తమకు కట్టెలు సరఫరా చేయాలని అడిగారు. వెంకయ్య మరురోజు వచ్చి రెడ్డితో మాట్లాడమన్నాడు. వాళ్ళు మరురోజు వస్తామని చెప్పిపోయారు. ఈ సంభాషణను అక్కడున్న నౌకర్లు విన్నారు. వచ్చిన ముగ్గురు వ్యక్తుల పోలికలను వారు స్పష్టంగా చెప్తున్నారు. ఆ ముగ్గురు వ్యక్తులు ఇంటిముందు పశువులకుగా నిర్మించివున్న కోనేరును చూడాలంటే, చూపించారటనూ, కోనేరు చూచి వాళ్ళు దారిన వారు పోయారు.

10 తేది ఆదివారం సాయంత్రం 5-30 గంటల సమయంలో ఆ ముగ్గురు వ్యక్తులే వచ్చారు. వెంకటరెడ్డిగారు ఇంటిముందు అరుగుమీద కూర్చొని వుంటినాడు. అయనతో కట్టెల సంగతే మాట్లాడారు. మంచినీళ్లు అడిగితే నౌకరు చేత తెప్పించియిచ్చాడు; త్రాగారు. సంభాషణ పదిహేను నిమిషాలపాటు జరిగివుంటుంది. ఇంతలో నన్న తూరపడింది. వాళ్లను రూములోకి పోయి కూర్చోమనిచెప్పి, తాను ప్రక్కనున్న రూములోకిపోయెను (అది అయన ఆఫీసుగది అట– అందులోనే పోస్టాఫీసు కూడా వుంది) రెండు నిమిషాలపాటు పిసాసని చూసుకొని, ఈ ముగ్గురువున్న గది

—కొరవ 5 వ పేజీలో

### ఇరువురు మంత్రుల పరామర్శ

రాపూరు శాసనసభ్యుడు– మంత్రి అయిన శ్రీ ఆనం సంజీవరెడ్డి మంగళవారంనాడు మద్దూరుపల్లికి పోయి వెంకటరెడ్డిగారి కుటుంబాన్ని పరామర్శించి వచ్చారు.

విద్యామంత్రి శ్రీ తిమ్మారెడ్డికి వెంకటరెడ్డిగారంటే ప్రత్యేక అభిమానం. తిమ్మారెడ్డిగారు 14 తేది నెల్లూరులో జి ప ఛైర్మన్ కుమారుని పెండ్లి చూచుకొని, వెంటనే మద్దూరుపల్లికి పోయి వెంకటరెడ్డి ఆప్తులతో చాలసేపు గడిపి, వారికి తన సానుభూతిని తెలియచేసి వచ్చారు. తిమ్మారెడ్డిగారితోటి కలెక్టరు వీరరాఘవన్ కూడా పోయివచ్చారు.

హోటల్
శ్రీ బాలకృష్ణ
ట్రంకురోడ్డు — నెల్లూరు
ప్రారంభం 16-5-70.
కాఫీ, ఫలహారం, భోజనం, రుచి, శుచి,
మర్యాద, అన్నిటిలోను మా ప్రత్యేకత
గమనించండి నమస్తే.

DWARAKA
Stockists:
MAFATLAL GROUP MILLS
WHOLE SALE AND RETAIL CLOTH MERCHANTS
TRUNK ROAD—NELLORE
Telephone: 946.
Latest & Moderate Varieties Available.
Rates fixed by the Government & Mills.

